విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 18, నవంబరు 2025

కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లాను కుష్ఠవ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్య ఆరోగ్యశాఖాధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులతో కలిసి జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి 30 వరకు కుష్ఠ వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని వైద్యాధికారులు సిబ్బంది పకడ్బందీగా చేపట్టి జిల్లాను కుష్ఠవ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

డోన్ వెలుగు ఏపీఎంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : డోన్,ప్యాపిలి మండలాల వెలుగు ఏపిఎం ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తూ డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలకు ఏరియా కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ అనేక అవినీతికి పాల్పడుతూ పొదుపు మహిళలకు, రైతులకు అన్యాయం చేస్తున్నాడని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులను అడ్డుపెట్టుకొని అధికారుల నుండి ఒత్తిడి లేకుండా ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడుతూ మల్లికార్జున లక్షలాది రూపాయలు అవినీతితో సంపాదించుకున్న సొమ్ముపై సమగ్ర విచారణ నిర్వహించి చర్యలు తీసుకుని అతనిని సస్పెండ్ చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు ఆధారాలతో సహా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే పీడీతో మల్లికార్జున అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శిఎస్. బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గసభ్యుడు రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ డోన్ వెలుగు అధికారి మల్లికార్జున మండల సమాఖ్య కమ్యూనిటీ ఇన్వెస్మెంట్ ఫండ్స్ నిధులను నెలకు రూ.50 వేల రూపాయల అదనపు ఖర్చుగా చూపించి దుర్వినియోగం చేయడం జరిగిందని, ప్యాపిలి మండలం మెట్టుపల్లి గ్రామంలో 11 లక్షల రూపాయలు గ్రామ ఐక్య సంఘం నిధులను డ్రా చేశాడని ఆరోపించారు.డోన్ మండల మహిళా సమాఖ్య తరపున ఢిల్లీ నుండి రైతులకు నేషనల్ లఖ్లీ వుడ్ మిషన్ నిధుల దుర్వినియోగంపై విచారణ నిర్వహించాలని కోరారు. వెంటనే అతని అవినీతిపై విచారణ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నంద్యాలలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పాలకేంద్రం పక్కన ఉన్న మురారి కాటన్ మిల్ ప్రాంగణంలో రైతులకు ఉపశమనం కల్పించే దిశగా మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లాంఛనంగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాటా డుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా పత్తి రైతులకు సరైన మద్దతు ధర (ఎంఎస్‌పీ) లభించేలా ఈ కొనుగోలు కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. దళారుల వ్యవస్థను తొలగించి, పారదర్శకతతో కూడిన కొనుగోళ్లను ప్రోత్సహిం చడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పత్తిని విక్రయించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు

ఎన్ఎండి ఫయాజ్, చాబోలు ఇలియాస్, మైనారిటీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మునియర్ ఖలీల్, మార్కెట్ యార్డ్ కార్యదర్శి, యార్డు వైస్ చైర్మన్ దియ్యాల రంగప్రసాద్, డైరెక్టర్లు అజ్మీర్, జనసేన పబ్బతి రవి, విజయ గౌరీ, నూర్ బాషా,బద్రిశెట్టి రవి, కాల్వ శీను, ధనుంజయ, మిల్లు ఓనర్లు, స్థానిక రైతులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్ధరాత్రి కుక్కలు దాడి..

రెండు దూడలు మృతి.. 5 దూడల పరిస్థితి విషమం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని చింతలచెరువు రస్తాలో లాలయ్య అనే పాడి రైతు పశువుల కొట్టంపై వీధి కుక్కల గుంపు ఒక్కసారిగా దూడలపై ఆదివారం అర్ధరాత్రి దాడి చేశాయి. ఈ దాడిలో 2దూడలు అక్కడికక్కడే చనిపోగా, మరో ఐదు దూడలు తీవ్రంగా గాయపడ్డాయి విషయం తెలుసుకున్న పశువైద్య సిబ్బంది రాత్రికి రాత్రే సంఘటన స్థలానికి వెళ్లి దూడలకు చికిత్సలు చేశారు. ఈ దాడిలో గాయపడ్డ దూడలను ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ దూడలను సోమవారం పరిశీలించి మెరుగైన చికిత్సలు అందించి మందులను అందజేశారు.వీటిలో రెండు దూడల పరిస్థితి పూర్తి విషమంగా ఉన్నట్టు ఆయన తెలిపారు. పాడి ద్వారా తాను జీవనం సాగిస్తున్నానని కుక్కల దాడితో తీవ్రంగా నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత పాడి రైతు కోరుతున్నారు. సిబ్బంది మహబుబ్ భాష, నవీన్‌లు పాల్గొన్నారు.

పాఠశాలలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - బనగానపల్లె: 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాలో భాగంగా నాలుగవ రోజు సోమవారం పట్టణంలోని ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడి యం హై స్కూల్ నందు తరగతులు 9,10 విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర వ్యాసరచన పోటీలు గ్రంథాలయం అధికారి మధు శేఖర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది అరుణ గీతామని, ప్రియదర్శిని స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

దేవస్థానం ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - బండి ఆత్మకూరు : మండలంలోని బయ్యపుకోడూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం ధర్మకర్తల మండలి కమిటీని సోమవారం నంద్యాల డివిజన్ అధికారి హరిచంద్ర రెడ్డిహాజరై ధర్మకర్తల మండలం చైర్మన్ బొంగు ఉదయ్ కుమార్ ,సభ్యులు రామసుబ్బారెడ్డి, జ్యోతి, లక్ష్మీదేవి ,ఎల్లా కృష్ణుడు, వెంకటేశ్వర్లు ,సాలమ్మ,ప్రసాదరావులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ భరద్వాశర్మ, జనసేన మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, గ్రామ టీడీపీ నాయకులు చిలమయ్య ,బాలుడు, బీజేపీ నాయకులు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర - చాగలమర్రి : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని భారతి విద్యామందిరంలో గ్రంథాలయ అధికారి రామచంద్రుడు విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల గురించి వ్యాసరచన,వక్తృత్వపు పోటీలను నిర్వహించారు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంప్రసాద్, కాంతారావు,లాలయ్యలు పాల్గొన్నారు.

యాగంటి దేవస్థానానికి వెండి హారతి పలక

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : బనగానపల్లె మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన ఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కార్తీకమాసాన్ని పురస్కరించుకొని పూజలు నిర్వహించి స్వామి వారికి 500 గ్రాములు గల వెండి హారతి పలకను కార్యనిర్వహణ అధికారి డి పాండురంగారెడ్డికి అందజేశారు. అనంతరం ఆలయ పూజారులు పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి అందజేశారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి పాండురంగారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్

విశాలాంధ్ర -మిడుతూరు : హత్యాయత్నం కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి నందికొట్కూరు కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ఓబులేసు సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు మేరకు మండల పరిధిలోని కడుమూరు గ్రామానికి చెందిన పల్లె హనుమంత రెడ్డిని చెక్కకు నిప్పు పెట్టి వీపుకు భుజాలకు తొడకు కాల్చికతో కాల్చినందున అదే గ్రామానికి చెందిన బూసి గారి రామలక్ష్మి రెడ్డి అలియాస్ రాము రెడ్డి, బూసి గారి వెంకట రమణారెడ్డి, బూసి గారి శ్రీనివాసరెడ్డిల పై గత నెలలో కేసు నమోదయింది. ఈ కేసులో ముగ్గురు ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి సోమవారం కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ 28 11 2025 వరకు రిమాండ్ విధించినట్లు ఎస్సై వెల్లడించారు.

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: పట్టణంలో ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుకుంటూ విద్యార్థులను ఆర్థిక దోపిడికి గురిచేసిన విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ "నంద్యాల పట్టణంలో రేకుల షెడ్‌లలో, ఇళ్లలో తరగతులు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. విద్యనే వ్యాపారంగా చేస్తున్నారని,వీటిపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో వారు ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల మేనేజ్మెంట్ వారు పెట్టుకున్న విధానంలో తల్లిదండ్రులు ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉంటే విద్యార్థులను పరీక్షలకు అనుమతించకుండా హింసిస్తున్నారని అన్నారు. విద్యార్థుల మానసిక ఆనందం కోసం ప్రభుత్వం ఆదివారం రోజున సెలవులు ఇస్తే ఆరోజు కూడా విద్యా ర్థులను మానసికంగా హింసిస్తూ చదువును తయారు చేసే మిషన్ లాగా విద్యార్థులను తయారు చేస్తున్నారని, వారి ఒత్తిడి వల్ల చాలామంది విద్యార్థులు ప్రాణాలను వదులుతున్నారని మండిపడ్డారు. తక్షణమే అలాంటి విద్యా సంస్థల పైన చర్యలు తీసుకొని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పర్యవేక్షణలో విఫలమైన ఎంఈఓ, డిప్యూటీ ఈవోలపైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మభాషా, వెంకట్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు నిరసన దీక్షకు సీపీఐ మద్దతు

విశాలాంధ్ర - నందికొట్కూరు : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మొక్కజొన్న పంటకు మద్దతు ధర రూ.2 వేల నాలుగు వందలు కేటాయించి కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని సీపీఐ జిల్లా నాయకులు రఘురాంమూర్తి, సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వైసీపీ నియోజవర్గ ఇన్చార్జి డాక్టర్ ధారా సుధీర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి స్థానిక పటేల్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షకు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిం చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల రైతుల పండించిన పంటలు పూర్తిగా దెబ్బతిని పెట్టిన పెట్టుబడులు కూడా రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు రూ.2 వేల నాలుగు వందలు మద్దతు ధర ప్రకటిస్తే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేయకపోగా రైతులను విస్మరించిందన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు మధ్యదళారులు మొక్కజొన్న పంటను పదిహేడు వందలకు కొనుగోలు చేయ్యడంవల్ల రైతులు నష్టపోతున్నారని, ప్రైవేటీకరణపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని విమర్శించారు. రైతులు పండించిన ఉల్లి, మొక్కజొన్న తదితర పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కేటాయించి,మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చెయ్యాలన్నారు. మద్దతు ధర లేకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు.

ఉమ్రా యాత్రలో విషాద దుర్ఘటన దురదృష్టకరం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటనపై న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పవిత్ర ఉమ్రా యాత్రలో భాగంగా సౌదీ అరేబియాలోని మక్కా నగరం నుండి యాత్రికులతో బయలుదేరిన బస్సు మదీనా నగరానికి 30 కిమీ. దూరంలోని అల్ ముఫ్రిహాత్ ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టడం వల్ల బస్సులోని 42 మంది యాత్రికులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్రా యాత్ర విషాద దుర్ఘటనలో హైదరాబాద్ తో పాటు, పలు తెలంగాణ జిల్లాలకు చెందిన ఉమ్రా యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, మృతుల ఆత్మకు శాంతి కలగాలని, ఆ అల్లాహ్ వారికి స్వర్గ ప్రాప్తిని కల్గించాలని, వారి కుటుంబాలకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

42మంది చనిపోవడంపై తీవ్ర దిగ్భ్రాంతి : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: సౌదీ అరేబియాలో మక్కా నుంచి మదీనాకు వెళ్తున్న క్రమంలో బస్సు రోడ్డు ప్రమాదంలో 42 మంది ప్రయాణికులు చనిపోవడం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఒక సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ వాసులు మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి

విశాలాంధ్ర - గడివేముల: వైజాగ్ సిఐఐ సమిట్ 2025లో భారీ పరిశ్రమలతో నిరుద్యోగ యువతీ, యువకులకు కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు స్వీకరించి పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైజాగ్‌లో రెండు రోజులపాటు సిఐఐ సమిట్ 2025 ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రానికి 13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. 16 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర- కొత్తపల్లి: కొత్తపల్లి మండల కేంద్రానికి నేడు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య రానున్నట్లు ఎంపీడీవో దాసరి మేరి టీడీపీ మండల కన్వీనర్ ఈ. లింగ స్వామి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో నేడు ఎమ్మెల్యే పర్యటించనున్నారు. మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో జరగబోయే గ్రీవెన్స్ కార్యక్రమానికి పాల్గొంటారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు సమస్యలు ఉంటే గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీల రూపంలో సమస్యను తెలిపి పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

సహాయ సహకార సంఘం ఎన్నిక వాయిదా

విశాలాంధ్ర - రుద్రవరం : గ్రామ పంచాయితీ పరిధిలో జరగాల్సిన "పాల ఉత్పాదక దారుల పరస్పర సహాయ సహకార సంఘం" పాలకవర్గ సభ్యుల ఎన్నిక వాయిదా పడినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ కోసం ఎన్నికల అధికారికి సాయంత్రం 4:00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంది. అయితే, ఈ సమయం వరకు ఎన్నిక జరగలేదని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. తదుపరి ఎన్నికల తేదీ పూర్తి వివరాలను అధికారులు త్వరలో వెల్లడిస్తారని ఆమె తెలిపారు.

అనుమానస్పద స్థితిలో ఇద్దరు మృతి..?

విశాలాంధ్ర - డోన్ : అనుమానస్పద మృతిలో వివాహితులు అక్రమ సంబంధం వున్న (మహిళా, పురుషుడు) మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం....సోమవారం సాయంత్రం పట్టణంలోని రాజా టాకీస్ దగ్గర నివాసుముంటున్నా అశ్వని (35) గృహిణిగా ఉంటోంది. భర్త పట్టణంలోని వెంకటనాయునిపల్లి రోడ్డులో కిరాణం షాప్ నిర్వహిస్తున్నాడు. అదేవిదంగా పాతపేటకు చెందిన ఫరీద్ (50) కు అశ్వని ఇంటికి తరచు వస్తుండేవాడని స్థానికులు తెలిపారు. అయితే సోమవారం సాయంత్రం ఒక్కసారిగా అశ్వని ఇంట్లో నుంచి మంటలు,పొగలు రావడంతో స్థానికులు గమనించారు. ఆ సమయంలో కూతురు ఇంటికి వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. పట్టణ సిఐ ఇంతియాజ్ బాషా అక్కడకు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. క్లూస్ టీమ్ కోసం సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.అశ్వానికి భర్త, కుమారుడు, కూతురు ఉన్నారు. ఫరీద్ కు భార్య, కుమార్తె ఉన్నారు. ఫరీద్ కు గతంలో గుండె సర్జరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు.ఏది ఏమైనా ఇద్దరు ఒక్కసారి ఇద్దరు మృతి చెందడం పట్టణం లో చర్చ నీయంశాగా మారింది...

పాత్రికేయులకు సన్మానం చేసిన రియల్ ఎస్టేట్ దిగ్గజం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు నిన్న జాతీయ మీడియా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఆకుల సలాం ఆధ్వర్యంలో పాత్రికేయులకు శ్యాలువ వేసి ఘన సన్మానం నిర్వహించారు. పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఆకుల సలాం ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని విపత్తుల సమయాలలో ప్రజలకు అండగా ఉంటూ ధాన్యం, కూరగాయలు, తనకు తోచిన సహాయం చేస్తూ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారన్నారు నిలిచారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలు సిరాజ్ వలి, మా భాష, సైఫుల్లా, నూర్, నబి రసూల్, పాత్రికేయులు పాల్గొన్నారు.

మద్దతు ధర లేక రైతన్న విలవిల..!

- మెంతా తుఫాను వల్ల వరిపంట నేలపాలు
- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జి.సోమన్న

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మద్దతు ధర లేక రైతన్న విలవిలలాడుతున్నారని, మెంతా తుఫాను వల్ల వరిపంట నేలపాలయిందని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జి.సోమన్న పేర్కొన్నారు. ప్రజా సమస్యల వేదికలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియకు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి పి.నరసింహులు, మహానంది రైతు సంఘం నాయకులు డి.రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం ఆరంభము నుండి నాలుగు సార్లు తుఫానులతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారని, రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన దళారులు సిండికేట్‌గా ఏర్పడి రైతుల వద్ద అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని వివరించారు. జిల్లాలో ఇద్దరు మంత్రులున్నప్పటికీ రైతుల పంటలను పరిశీలించి ఒక్క హామీ కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. మెంతా తుఫాను వల్ల జిల్లాలో సుమారు 3వేల ఎకరాలలో వరి పంట నేలవాడడం జరిగిందని, ఇంతవరకు వ్యవసాయ అధికారులు పరిశీలించి అంచనా వేయకపోవడం చాలా దుర్మార్గమన్నారు. మహానంది మండలంలో అరటిపంటకు ధరలు లేక రైతులు అల్లాడుతున్నారని, వెంటనే అరటి పంటకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని లేని పక్షంలో జిల్లాలోని రైతులందరిని కలుపుకొని కలెక్టర్ కార్యాలయ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మధు, పెద్దిరెడ్డి, డి.మౌలాలి, నరసింహులు వెంకటేశ్వర్లు శ్రీనివాసులు పుల్లయ్య చిన్న బాబు రమణ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షా కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను డోన్ డిప్యూటీ డిఇఓ వెంకట్రామిరెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ అధికారి రఘురామిరెడ్డి తో కలిసి పరిశీలించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, సెయింట్ మేరీస్ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. 2025-26 లో నిర్వహించే పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో అవసరమయ్యే వసతులు సదుపాయాలను పరిశీలించామన్నారు. ప్రభుత్వము నిర్దేశించిన 100 రోజుల ప్రణాళికను ప్రధానోపాధ్యాయులు తప్పక పాటించాలని అన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా విద్యను బోధించి పరీక్షలకు సిద్ధం చేయాలి అని ప్రధానోపాధ్యాయులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు శ్రీధర్ రావు, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో విజయ డంక రాష్ట్రస్థాయికి ఎంపిక

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ పోరాట పటిమ కనపరిచి విజయడంకా మోగించారు. అనంతరం రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో సైతం తమ ప్రతిభ నైపుణ్య ప్రతిభా పాటవాలను కాపరచడంతో శిరివెళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.గోవిందరాజు విజేతలను సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కూల్ లైఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్ భాల్ పోటీలలో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని అండర్ 17 విభాగంలో 10వ తరగతి విద్యార్థులు నవనీత, 8వ తరగతి విద్యార్థి మహబూబ్ బాషా, క్రీడా పోటీలలో పోరాట పటిమ ఘనపరిచి విజయ డంక మోగించినట్లు తెలిపారు. అండర్ 14 విభాగంలో నాజియా వెస్ట్ గోదావరి, కడప జిల్లా పులివెందులలో ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి తెలియజేశారు.

దొంగల్లో మంచి దొంగే..!

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండలంలోని కోరుమానుపల్లి గ్రామంలో రెండు రోజుల కిందట చోరికి గురైన బంగారు బాధిత కుటుంబానికి మళ్లీ దక్కింది. దీంతో గ్రామ ప్రజలు దొంగతనానికి పాల్పడిన వ్యక్తి మంచి దొంగగా చర్చించుకుంటున్నారు. ఈనెల 15వ తేదీన పట్టపగలే గ్రామంలోని మొలక రాజారెడ్డి ఇంటి తలుపులు తెచ్చి బీరువాలోని నాలుగు తులాల బంగారు ఆభరణాలు దుండగులు చోరీకి పాల్పడ్డారు. రాజారెడ్డి కుటుంబ సభ్యులు గ్రామ సమీపంలోని గుండం ఆంజనేయ స్వామి దర్శనానికి వెళ్లినప్పుడు పట్టపగలే ఇంటిలోకి చొరబడి 4తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకు వెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ఫింగర్ ప్రింట్స్‌ను సేకరించడంతో దొంగ బెంబేలెత్తి బంగారు ఆభరణాలను 16వ తేదీ అర్ధరాత్రి రాజారెడ్డి ఇంటి తలుపులు వద్ద ఉంచి ఇంటి పైకి రాళ్లు వేశారని తెలిపారు. దీంతో రాళ్ల సిద్ధం రాజారెడ్డి ఇంటి తలుపులు బంగారు ఆభరణాలు కనపడ్డాయి. దీంతో చోరికి గురైన బంగారు ఆభరణాలు కనబడడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎవరో చోరీకి పాల్పడిన దొంగ మంచి దొంగే అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. అనుమానం ఉన్న కొందరి ఫింగర్ ప్రింట్‌ను పోలీసులు సేకరించడంతోనే దొంగ భయపడి బంగారు ఆభరణాలు తలుపు వద్ద ఉంచి పరారైనట్లు తెలుస్తున్నది.

మానవత్వం చాటుకున్న బీసీ రాజారెడ్డి



విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వృద్ధురాలిని బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్యాపిలి పట్టణానికి చెందిన వృద్ధురాలు కద సోమవారం సందర్భంగా యాగంటి క్షేత్రానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఆమె బంధువు వెంట మోటార్ సైకిల్ పై వెళుతుండగా మార్గ మధ్యలో దద్దనాల చెరువు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై కింద పడడంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. అదే మార్గంలో బనగానపల్లెకు వస్తున్న బిసి రాజారెడ్డి సంఘటన గమనించి వెంటనే ఆమెను తన సొంత వాహనంలో బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు గాయాల పాలైన వృద్ధురాలు బిసి రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పదిమంది పేకాటరాయుల్లు అరెస్ట్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని నందిపాడు గ్రామంలోని ఆలయం వద్ద పేకాట ఆడుతున్న పదిమంది పేకాటరాయుల్లను అరెస్ట్ చేసినట్లు సిఐ రమేష్ బాబు సోమవారం తెలిపారు. గ్రామంలోని వీరభద్ర స్వామి గుడి బయట పదిమంది పేకాట ఆడుతుండగా దాడి చేశామన్నారు. వారి వద్ద నుండి రూ.8,200 ను స్వాధీనం చేసుకొని పదిమందిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 18, నవంబరు 2025

కేంద్ర మంత్రి మనోహర్ లాల్‌కి స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన కేంద్ర విద్యుత్ మరియు గృహ , పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్‌కి ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్పోర్ట్‌కి విచ్చేసిన కేంద్ర విద్యుత్ మరియు గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్‌కి, కేంద్ర విద్యుత్, రెన్యువబుల్ ఎనర్జీ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ గారికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు కర్నూలు ఎయిర్ పోర్టులో తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

కేంద్ర మంత్రికి ఆత్మీయ వీడ్కోలు : గ్రీన్ కో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ సైట్ లో మినిస్ట్రీ ఆఫ్ పవర్ కి సంబంధించిన

పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అనంతరం కర్నూలు జిల్లా పర్యటనను ముగించుకొని కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన కేంద్ర విద్యుత్ మరియు గృహ ,పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ గారికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు..

చనిపోయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు : ఎమ్మిగనూరు మున్సిపల్ పారిశుద్ధ్యం విభాగంలో పనిచేస్తున్నటువంటి 13 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులు కరోనా సమయంలో విధులు నిర్వహిస్తూ చని పోయిన కార్మిక కుటుంబాల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రంను నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్‌తో కలసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపల్ పారిశుద్ధ్యం విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాల్ని ఆదుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులకి జిల్లా కలెక్టర్లకి ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డికి, ప్రస్తుత ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు ఇచ్చే రెండు లక్షల రూపాయలు తీసుకోకుండా ఉద్యోగాలు కావాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నప్పటికీ నాలుగు సంవత్సరాల నుండి ఈ సమస్యను పరిష్కారం కాకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అందుకే గత్యంతరం లేని పరిస్థితుల్లో ఏఐటీయూసీ ,ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని వారి కుటుంబ సభ్యులతో ఆందోళనలో నిరసనలు నిర్వహిస్తూ సోమవారం రిలే నిరాహార దీక్షలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ న్యాయమైన కార్మికుల సమస్యను పరిష్కారం చేయకపోతే మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని హెచ్చరించారు.

ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలోని ప్రైవేట్ ట్రావెల్స్, ప్రైవేట్ విద్యాసంస్థలు బస్సులు ఎటువంటి ఆర్.టి.ఎ నిబంధనల్ని పాటించకుండా విద్యార్థుల, ప్రయాణికుల ప్రాణాలతో చేలగాటం ఆడుతున్నారని ఇలాంటి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్నలు ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, బిసన్నలు మాట్లాడుతూ రవాణా శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ, నిద్ర అవస్థలో ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ యాజమాన్యాలు ఆర్.టి.ఎ నిబంధలనలను బేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా వారి దందాను కొనసాగిస్తున్నారన్నారు.ప్రైవేట్ విద్యాసంస్థలు కనీస ఫిట్ నెస్ లేని బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి, కనీస అనుభవం లేని డ్రైవర్లతో వాహనాలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే ఆర్.టి.ఎ అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వ అధికారులు హడావిడిగా మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి నామమాత్రపు కేసులవంటి కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం ప్రైవేట్ ట్రావెల్స్, విద్యాసంస్థల బస్సులను, ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బస్సులను సీజ్ చేసి సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షలు అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఆర్‌టీవో అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు

ఉద్యోగాలు కల్పించకపోతే ఆత్మహత్యలే శరణ్యం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు మున్సిపాలిటీలో అవుట్సోర్సింగ్ ఉద్యోగాలను కల్పించాలని కోరుతూ ఏఐటీయూసీ, ఐఎఫ్టియూ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలను సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న,సీపీఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) జిల్లా ఉపాధ్యక్షుడు రాజులు ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షను ఉద్దేశించి ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి కె. తిమ్మా గురుడు,ఐఎఫ్టియూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర మాట్లాడుతూ ఎమ్మిగనూర్ మున్సిపాలిటీలో ఏండ్ల తరబడి పారిశుద్ధ పని చేస్తూ 13 మంది కార్మికులు విధుల్లో మరణించడం జరిగిందని, మరణించిన కుటుంబ సభ్యులకు మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాల్సి ఉండగా అందుకు భిన్నంగా ఎమ్మిగనూరు మున్సిపాలిటీ అధికారులు కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించకుండా ఐదు సంవత్సరాల నుండి నిత్యం కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ కాలయాపన చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలు రోజు గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తినడానికి తిండి లేక వస్తువులు అమ్ముకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి మున్సిపల్ అధికారులు కల్పించారని వారు వపోయారు.ఎమ్మిగనూరు నియోజవర్గంలో ప్రజాప్రతినిధులు కార్మికుల ఉద్యోగం కల్పించడంలో ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, నియోజకవర్గ శాసనసభ్యులు, మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి వీరికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు సల్మాన్,భీమన్న గౌడ్, కార్మికుల యోహాను,ఈరన్న,విక్రం, కేశన్న కేశన్న, అల్లా బకాష్, మునేంద్ర, వీరేష్, శివ, సోమన్న, మార్టిన్, పాల్గొన్నారు.

పత్తి రైతుల సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఈనెల 18,19 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి పత్తి రైతుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య పిలుపునిచ్చారు. సోమవారం బీమాస్ సమావేశ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, ఏపీ రైతు సంఘం గౌరవాధ్యక్షుడు కారన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి టి,వీరేష్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణలోకి తీసుకుంటూ వ్యవసాయ రంగాన్ని కాపాడుకునే దిశలో ఏపీ గౌరవాధ్యక్షుడు పి.రామచంద్రయ్య అధ్యక్షతన జరుగు సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత కిసాన్ సభ,అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి రాజన్ క్షీరా సాగర్,రావుల వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి రఘువీరారెడ్డి,ఏపీ రైతు సంగం అధ్యక్ష, కార్యదర్శి జి.ఈశ్వరయ్య, జెవివి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం పలువురు ముఖ్య నేతలు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. మేధావుల ప్రసంగాన్ని విని అధికార కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పే విధంగా రైతులు,కార్మికులు, కర్షకులు సన్నద్ధమయ్యే విధంగా అతిరథ మహారాజులు ప్రసంగించడం జరుగుతుందని తెలిపారు. సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ రైతులను కార్మికులను కర్షకులను అధిక సంఖ్యలో సమకూర్చి సమ్మేళనాన్ని దిగ్విజయం చేసే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఊబి నీటిని అరికట్టండి

విశాలాంధ్ర-హొళగుంద: స్థానిక నీలకంటేశ్వర స్వామి ఆలయం వద్ద ఊబి నీరు రోడ్డుపై ప్రవహించడం వల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ప్రజలు వాపోయారు. వర్షాకాలం నుండి ఊబి నీరు రోడ్డుపై ఎక్కువగా తిరగడం వల్ల రోడ్డు గుంతల మయంగా మారిందని రోడ్డుపై మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలకు ఆవాసంగా మారి ఒదని కాలనీవాసులు తెలిపారు. దేవాలయాల దర్శన కోసం, మసీదు ప్రార్థనల కోసం వెళ్లాలంటే మురికి నీటిని తొక్కుకుంటూ వెళుతున్నామని భక్తులు అన్నారు. ఊబి నీరు రోడ్డుపై నిలవడం వల్ల దుర్గంధంగా మారిందని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని రోడ్డుపై ఊబి నీరు నిల్వ ఉండకుండా ప్రవహించకుండా చూడాలని ప్రజలు, కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ సమాధానం ఇస్తూ ఊబి నీటి వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా కొత్తగా సిసి రోడ్డు నిర్మిస్తామని అన్నారు. డ్రైనేజీలను శుభ్రపరచామని నిధులు వచ్చిన వెంటనే ఊబి నీరు లేకుండా చూస్తామని అన్నారు.

సిఐ కుటుంబానికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: సిఐ సతీష్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్డీవో భరత్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. తిరుపతి పరకామణి హుండీ లెక్కింపులో నిజాయితీగా పని చేసిన సిఐ సతీష్‌ను అత్యంత దారుణంగా హత్య చేయడం బాధాకరమన్నారు. సిఐ సతీష్ కుమార్ కుటుంబానికి ఐదు ఎకరాల భూమి, కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి, గ్రూప్ 2 ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వం ధ్యేయం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృదే ముఖ్య ధ్యేయంగా పనిచేస్తుందని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోకులపాడు నుండి లద్దగిరి క్రాస్ రోడ్డు వరకు ,తోగర్చేడు నుండి వెల్దుర్తి క్రాస్ రోడ్ వరకు వేసిన బిటి రోడ్డును రిబ్బన్ కటింగ్ చేసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాబార్డు నిధుల కింద రూ.2 కోట్ల 70 లక్షలు నిధులను మంజూరు చేయించి బీటి రోడ్డు వేయడం జరిగిందన్నారు. ముందుగా కంబాలపాడు చెరువు కట్టమీద నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాయతీరాజ్ ఈఈ మహేశ్వర్ రెడ్డి, డి ఈ శేషయ్య, గుత్తేదారుడు మహేశ్వర్ రెడ్డి, పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబిసాహెబ్, టిడిపి సీనియర్ నాయకులు మర్రి శ్రీరాములు, మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు, టిడిపి లీగల్ అడ్వైజర్ ఎల్వీ ప్రసాద్, యూత్ అధ్యక్షులు రఫీ సాహెబ్, వెల్దుర్తి జ్ఞానేశ్వర్ గౌడ్, బలరాం గౌడ్, సర్పంచ్ రామాంజనేయులు, సర్పంచ్ భర్త శివరాముడు, రామాంజనేయులు, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ప్రభుత్వ భూములను కాజేసిన మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ సోమవారం పెద్దకడబూరులోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో సీపీఐ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ లలిత కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కమిటీ సభ్యులు రాజు, సహాయ కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ కల్లుకుంట గ్రామ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 514 భూమిలో నిరుపేదలైన దళితులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ నిరుపేదలను మోసం చేసి పెత్తందార్లకు భూమిని కట్టబెట్టారాని ఆరోపించారు. ఇలా గ్రామంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసి అమ్ముకొని అక్రమంగా డబ్బులు సంపాదించినారన్నారు. నిరుపేదలైన దళితులు భూమి లేక కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి, దళితులను సాగుబడిలోకి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు మాదిగ చిన్నన్న, మాదిగ మల్లెమ్మ, మాదిగ అబ్రహం,మాదిగ సుందరం చాకలి బతకన్న, బోయ ఉసేని, వడ్డే గంగన్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శికి సన్మానం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మండల కమిటీ నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నుకోబడిన టీడీపీ సీనియర్ నాయకుడు పసుపు సైనికుడు కటిక హసన్ సోమవారం పందిపాడు షరీఫ్ షాబుద్దీన్ శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాణ్యం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తలారి విజయుడు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్ సర్కార్, మనోహర్ రెడ్డి ,మహ్మద్ అనీఫ్, మా భాష ,పట్టేలా ,మోహన్ , పాల్గొన్నారు.

గ్రంథాలయ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సిల్వర్ జూబ్లీ కళాశాల గ్రంథాలయం ఆధ్వర్యంలో సోమవారం బుక్ ఎగ్జిబిషన్, గ్రంథాలయ అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుక్కు ఎగ్జిబిషన్లో కళాశాలలో లభ్యమయ్యే అరుదైన పుస్తకాలు, జీవిత చరిత్రలు, ఆటో బయోగ్రఫీ పుస్తకాలు,పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకాలు, ఎగ్జిబిషన్లో పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల గ్రంథాలయ అధికారి డాక్టర్ నాయకంటి మద్దయ్య మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తి రైతుల సమ్మేళనానికి తరలిరావాలి

విశాలాంధ్ర-పత్తికొండ: నేడు, రేపు రెండు రోజులపాటు ఆదోనిలో జరిగే పత్తి రైతుల సమ్మేళనానికి రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి, జిల్లా సమితి సభ్యులు పెద్ద ఈరన్న , ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రంగన్న పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని దూదేకొండ గ్రామంలో రైతులును కలుసుకొని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి పంటకు కనీస మద్దతు ధర 12 వేల రూపాయల ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఘోర ప్రమాదం చెల్లాచెదురైన మృతదేహం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణానికి కూత వేట దూరంలో ఉన్న మండిగిరి మేజర్ గ్రామపంచాయతీలో ఆదోని-గుత్తి ప్రధాన రహదారిపై సొల్లిగి రెస్టారెంట్ ముందు గోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం సా॥గం॥4లకు చోటుచేసుకుంది. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉండగా పట్టణంలోని ఎంఐజి కాలనీలో నివాసమున్న జి.మాధవ స్వామి(52) అను వ్యక్తి రోడ్డు సైడ్‌కు నడుచుకుంటూ వెళుతుండగా అతి వేగంగా వచ్చిన ఏపీ04వి1430 నెంబర్ గల లారీ ఢీకొని మృతదేహాన్ని టైర్లు కింద తోచుకుంటూ 30మీటర్ల మేర లాక్కొని వెళ్లడంతో బాడి చెల్లాచెదరమైంది.మృతుడు మాధవస్వామి ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో వాచ్మెన్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం.ట్రాఫిక్ పోలీసులు లారీ,డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతుడి పూర్తి వివరాలు,ప్రమాదానికి గల కారణాలు దర్యాప్తులో తెలనున్నాయి.

స్వతంత్ర సమరయోధుల త్యాగాలపై అవగాహన

విశాలాంధ్ర -ఓర్వకల్లు : మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జరుగుతున్న 58వ గ్రంథలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారిని కౌసల్య ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర సమరయోధులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్ల నుండి భారతదేశ ప్రజలను విముక్తి చేసేందుకు స్వాతంత్ర సమరయోధులు చేసిన ప్రాణ త్యాగల గురించి వివరించారు పుస్తక పఠనం వల్ల లభించే జ్ఞాన సంపద గురించి విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని కౌసల్య వివరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ 7,8 తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కంబదహాల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక

విశాలాంధ్ర - సి.బెళగల్ : ఫుట్బాల్ పోటీలలో ప్రతిభ కనపరిచి కంబదహాల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. గత నెలలో కర్నూల్లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి ఫుట్బాల్ క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంబదహాలు విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎన్నికయ్యారని ఇంచార్జి హెచ్ ఎం.అక్బర్ సోమవారం తెలిపారు. అండర్ 17 విభాగంలో ఎం .డేనియల్, సి.పుష్పవతి అండర్ 14 విభాగంలో బి ఇందు ఎన్నికైన క్రీడాకారులు అండర్ 14 చిత్తూరు జిల్లా మదనపల్లి, అండర్ 17 గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా అభినందన సభలో వ్యాయామ ఉపాధ్యాయుడు బబ్లు శ్రీనివాసులు ప్రశంశించారు.

పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలి

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని పెంచికలపాడు గ్రామంలో ఉన్న మంజిత్ కాటన్ మిల్లును సోమవారం జిల్లా కలెక్టర్ ఎ.సిరి సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పత్తి మిల్లు యజమానులకు సూచించారు. మద్దతు ధరకు పత్తి కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు అన్ని సదుపాయాలు అందేలా చూడాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించడంతోపాటు తూకం, చిల్లంపు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాని కలెక్టర్ సూచించారు.

పత్తిరైతుల సమ్మేళనంను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : పత్తిరైతుల సమ్మేళనంను విజయవంతం చేయాలని ఏపీ రైతుసంఘం కల్లూరు మండల కార్యదర్శి బి.రాముడు కోరారు. సోమవారం 18,19 తేదీల్లో ఆదోనిలో జరుగు పత్తిరైతుల సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ ఆటోలో కరపత్రాలు పంపిణీ చేశారు.కల్లూరు మండలంలోని పెద్దటేకూరు, చిన్నటేకూర్, కొట్టాల నాగలాపురం, పర్ల, కే మార్కాపురం గ్రామాలలో ఆటో ప్రచారం నిర్వహించారు. పెద్ద టేకురు పుల్లన్న,భాష, డిడి పాడు కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజారోగ్య, ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగాలకు సంబంధించి వివిధ ప్రాంతాల ప్రజలు 26 అర్జీలు సమర్పించారు. వాటిని నిశితంగా పరిశీలించిన కమిషనర్, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, ఆర్ఓ జునైడ్, స్వర్ణలత, కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడమే ప్రభుత్వం లక్ష్యం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : సంక్షేమ పాలన గ్రామాల అభివృద్ధి సీఎం చంద్ర బాబు తోనే సాధ్యమని ప్రజల దాహార్తిని తీర్చడ మే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని టీడీపీ పాణ్యం బిసి సెల్ ఉపాధ్యక్షులు తలారి విజేయుడు అన్నారు. నన్నూరులో ప్రభుత్వ నిధులతో గతంలో వేయించిన బోరును మోటార్ ఆన్ చేసి నిటిని బైరెడ్డి కాలనిలోని ట్యాంక్‌లోకి విడుదల చేశారు. గ్రామ సర్పంచ్ బ్రహ్మయ్య పంచాయతీ అభివృద్ధి అధికారి బషిరున్ బేగమ్ ,ఆర్.డబ్ల్యూవ్.యస్ ఇంజనీర్ శ్రీనివాసులు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యస్.షంషుద్దీన్ వార్డు సభ్యులు సర్దార్ బేగ్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సాధ్యం

విశాలాంధ్ర-గోనెగండ్ల : చదువుకుంటేనే మనం ఏదైనా సాధించగలమని, ఇంకొకరికీ సహాయం చేయగలమని ఎంఈఓ రామాంజినేయులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గోనెగండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్ స్కూల్)కు, ఆ పాఠశాల పూర్వ విద్యార్థి పి.ఫారుక్ భోజనం ప్లేట్లను బహుకరించారు. ఈ భోజనం ప్లేట్ల పంపిణీ కార్యక్రమానికి ఎంఇఓలు రామాంజినేయులు, నీలకంఠ, నాటి వలంటీర్ ఉపాధ్యాయుడు ఊట్ల రంగన్న హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగాకష్టపడి చదువుకుంటేనే ఉన్నత శిఖరాలకు చేరుకో గలరని తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్ఎం బతకన్న ఆధ్వర్యం లో ఎంఇఓలు, నూర అహమ్మద్ తదితరులను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, నాటి గురువులు ఊట్ల రంగన్న. అనిఫ్, పూర్వ విద్యార్థులు రంగస్వామి నాయుడు, కిరణ్ కుమార్, మునిస్వామి, కౌలుట్లయ్య , అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జోహరాపురంలో వరి పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర - నందవరం : పెద్దకొత్తిలి గ్రామ పంచాయతీ పరిధిలోని జోహరాపురం గ్రామంలో వరి పంటకోత ప్రయోగమును నిర్వహించామని మండల వ్యవసాయాధికారి సరిత తెలిపారు. సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కురువ భీమన్న పొలంలో 5 ఐ 5 విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం చేశామని, అందుకు 15.84 కేజీల దిగుబడి రావటం జరిగిందన్నారు. ఎకరాకు సుమారుగా 35- 40 బస్తాల వరకు దిగుబడి రావటం జరిగిందని తెలిపారు. ఇప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే పంటల దిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విఎఏ రాఘవేంద్ర, ఎంపీఈఓ శ్రీనివాసులు, గ్రామ రైతులు పాల్గొన్నారు..

మరిన్ని వార్తలు E-PAPERలో

డాక్యుమెంట్ పోయినది

పుడిచెర్ల గ్రామానికి చెందిన వై.వెంకటరామిరెడ్డి కూతురు వై.జాహ్నవి అనే యువతి కొన్ని అనివార్య కారణాల వల్ల తన ఒరిజినల్ డాక్యుమెంటు (NCC A) పోగోట్టుకుంది. ఆగస్టు 1 తేదిన 2025 ఉదయం 11:00 గంటలకు పుడిచెర్ల గ్రామం నుండి కర్నూలుకి ఆటోలో రావడం జరిగింది. జిరాక్స్ చెయించుకోవాలని చూసే సరికి ఆ యువతి ఒరిజినల్ డాక్యుమెంటు (NCC A) కనిపించకుండా పోయింది. ఎవరికైనా దొరికితే ఈ నంబర్లను సంప్రదించండి.

9392377913, 8374301864.

రోడ్డు మధ్యలో కరెంట్ స్తంభం

విశాలాంధ్ర-ఆలూరు : ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో బస్టాండ్ నుండి చెరువు కట్ట వైపు వెళ్లే ప్రధాన రోడ్డులో ఉన్న విద్యుత్ స్తంభం స్థానికులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ స్తంభాన్ని తొలగించాలని గ్రామస్తులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులను కోరినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రస్తుతం ఆ మార్గంలో సీసీ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే రోడ్డుమధ్యలో స్తంభం అలాగే ఉంచితే వాహనాలు తిరగడానికి, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సర్పంచ్ మోహన్ రాజ్, ఎంపిటిసి సునంద, పటేల్ యాదవ్ తదితరులు స్పందిస్తూ, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖ అధికారులు వెంటనే కరెంట్ స్తంభాన్ని తొలగించాలి అని డిమాండ్ చేశారు.

శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

సాంప్రదాయబద్ధంగా పుణ్య నది స్నానాలు

విశాలాంధ్ర - శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లు తున్న శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను కార్తీక మాస చివరి ఆది సోమవారాన్ని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకొని పవిత్ర పాతాళ గంగ లో పుణ్యస్నాల ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వీకువస్వామి అమ్మవా ర్లను దర్శించుకునేందుకు వేకువ జామున్ నుండే భక్తులు క్యూ లైన్‌లో బారులు తీరారు అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకోవడంతో శ్రీశైలం అంతా కూడా భక్తులతో నిండిపోయింది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ఆలయ వేళలో మార్పులు చేశారు కార్తిక మాసం కావడంతో భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా కార్తీకదీపం వెలిగించుకునేందుకు శివాజీ గోపురం వద్ద మరియు గంగాధర మండపం వద్ద దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు అల్పాహారం పాలు బిస్కెట్లు పంపిణీ స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి అధికారులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా చర్యలు తీసుకున్నారు సుమారు 70 వేల మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా..

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు కల్పిస్తాం

- 187 టిడ్కో ఇళ్ల పంపిణీలో మంత్రి టీజీ భరత్
- టిడ్కో గృహాల పూర్తికి రూ.18 కోట్లు విడుదల
- 10 వేల ఇళ్లు మార్చి 31 నాటికి పూర్తి చేస్తాం
- అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తాం
- పరిశ్రమలతో యువతకు ఉద్యోగావకాశాలు

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు ఇస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ పేర్కొన్నారు. సోమవారం జగన్నాథగట్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ కాలనీలో నిర్మాణాలు పూర్తైన టిడ్కో గృహాలను మంత్రి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 2,61,040 టిడ్కో గృహాలు ఉండగా, వాటిలో 1.40 లక్షల గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇందులో కర్నూలులోనే 10 వేల ఇళ్లు ఉండటం, మిగిలిన వాటి పూర్తి కోసం రూ.18 కోట్లు మంజూరు కావడం మన ప్రాంతానికి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత అని చెప్పారు. 976 ఇళ్లలో తొలుత 187 ఇళ్లను ఇస్తున్నామని, మొత్తం 40 వేల మంది ఇక్కడ నివాసాలు ఏర్పడితే ఈ ప్రాంతం చిన్న పట్టణంలా మారుతోందనీ వివరించారు. నివాసాలు అధికంగా ఉండడమే సౌకర్యాల వేగవంతమైన అందుబాటుకు దోహదం అవుతుందని, పోలీస్ ఔట్‌పోస్ట్, యూ-టర్న్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఔట్‌పోస్ట్, అర్బన్ హెల్త్ సెంటర్, స్కూల్ ఏర్పాటు చేస్తూ, ఇళ్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇక్కడే నివసించేందుకు వసతులను కల్పిస్తున్నామని చెప్పారు.ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. 2017లో చంద్రబాబు టిడ్కో గృహాలను ప్రారంభించారని, ఎన్నో ఏళ్ల తర్వాత

పేదలకు ఇళ్లు అందుతున్న రోజు వచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 18 కోట్లు మంజూరు చేసి అన్ని వసతులను కల్పించడంతో మార్చి 31లోపు 976 ఇళ్లను అందించగలమని అన్నారు. మంత్రి టీజీ భరత్ అవ్వడం ప్రాంతానికి అదృష్టమని, ఓర్వకల్లు మండలంలో పరిశ్రమలు రావడంతో 13 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ.. పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 92 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. టిడ్కోలో అన్ని వసతులతో పేదలకు అనువైన గృహాలు నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి.విశ్వనాథ్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వమ్మ, బొందిలి కార్పొరేషన్ విక్రమ్‌సింగ్, బ్రహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.కే శ్రీనివాసరావు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజూనాథ్, ఏపి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బోయ రామాంజనేయులు, కార్పొరేటర్లు పరమేష్, కైప పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలోని వల్కూరు గ్రామ పరిధిలో ఎల్ఎల్‌సి కాలువలో సోమవారం గుర్తు తెలియని మగ శవం లభ్యమైంది.సుమారు 50 ఏళ్ల వయస్సు ఉన్న ఈ వ్యక్తి శరీరం పూర్తిగా ఉబ్బి ఉండగా,నీటిలో కొట్టుకుని వచ్చి పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఎల్ఎల్‌సి వర్క్ ఇన్స్పెక్టర్ మాదన్న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతుడి వివరాలు తెలిసినవారు వెంటనే కోడుమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9121101070 లేదా ఎస్సై నెంబర్ 9121101071 లకు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

హొళగుంద రోడ్లకు మహర్దశ

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద రోడ్లకు మహర్దశ వచ్చింది. స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి కోవెల తోట రోడ్, అయోధ్య నగర్ కాలనీ వరకు కొత్త రోడ్డు నిర్మాణానికి ఆర్ అండ్ బి డి ఈ వెంకటేశ్వర్లు, ఎ ఈ సాయి సురేష్, సుగుణ కన్స్ట్రక్షన్ కంపెనీ సూపర్వైజర్ రఘునాథ్ రెడ్డి, రోడ్డు కొలతలు తీసుకొని రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. డి ఈ వెంకటేశ్వర్లు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కోటి 48 లక్షల రూపాయల ప్రణాళిక నిధులతో స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్ వరకు సిసి రోడ్డు నిర్మిస్తామని అలాగే మన గ్రోమర్ నుండి కోయిల తోట రోడ్డు వరకు సింగల్ లైన్ సిసి రోడ్డు వేస్తామని అయోధ్య నగర్ కాలనీలో వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు బీటి రోడ్డుతో నిర్మిస్తామని స్పష్టం చేశారు. ప్రసిద్ధ దేవాలయం దేవరగట్టు కు వెళ్లే ఆర్ అండ్ బి కొత్త రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి అని దీని ద్వారా మూడు కిలోమీటర్ల మేర కొత్త బీటీ రోడ్డు వేస్తామని స్పష్టం చేశారు. ధనాపురం నుండి హెబ్బటం వరకు 12 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి 7 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి రోడ్డు పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హెబ్బటం నుండి హొళగుండా వరకు కొత్త రోడ్డు వేయడానికి 9 కోట్ల రూపాయల నిధుల కోసం ప్రతిపాదనలు పంపించామని త్వరలో టెండర్ పిలిచి కాంట్రాక్టర్కు పనులు అప్పగించడం ఉన్నతాధికారులు తీసుకుంటారని అన్నారు. ధనాపురం నుండి హెబ్బటం వరకు సింగిల్ రోడ్డు వేయడం జరుగుతుందని కొత్త రోడ్ల నిర్మాణానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. డి ఈ వెంట టిడిపి నాయకులు డిఎస్ భాష, దుర్గప్ప, వీరేంద్ర ఉన్నారు.

వృద్ధులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్ది సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి సోమవారం కర్నూల్ మద్దూర్ నగర్ నందు గల అమ్మ వృద్ధుల ఆశ్రమంలో తల్లిదండ్రుల ,వయో వృధా పౌరుల భరణ పోసిన, సంక్షేమ చట్టం 2007 పై అవగాహన కల్పించారు. ఈ చట్టం ప్రకారం తల్లిదండ్రుల సంరక్షణ పట్టించుకోకుండా వారిని వీధులలో వదిలివేసిన వారిపై క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం మూడు నెలలు జైలు శిక్ష , ఐదువేల రూపాయల జరిమానా విధించబడును తెలిపారు. పిల్లలు పట్టించుకోని తల్లిదండ్రులు వారి పిల్లలపై మెయింటెనెన్స్ కేసులు వేసి వారి నుండి తమ జీవనానికై భరణాన్ని పొందవచ్చునని తెలిపారు. వృద్ధులకు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే నేరుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్. 15100 కైనా ఫోన్ చేసి వారి సమస్యను తెలుపు కోవచ్చని తెలిపారు. జిల్లా న్యాయ సేవాది అధికార సంస్థ ఎల్లప్పుడు వృద్ధులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ న్యాయవాది రాంపుల్లయ్య, ఆశ్రమం నిర్వాహకులు,వృద్ధులు పాల్గొన్నారు

అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండలం కె.నాలాపురంలో వెలిసిన శ్రీ సుంకులాపరమేశ్వరి అమ్మవారి హుండీ ఆదాయం రూ.18.30 లక్షలు వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. సోమవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో హుండి లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు గ్రూప్ దేవస్థానం ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ విష్ణు తేజ్ నాయుడు, అసిస్టెంట్ మేనేజర్ కార్తీక్, ఆలయ సిబ్బంది కేశవ్, ఆలయ పూజారులు, స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పత్తి సాగు చేసి వచ్చిన దిగుబడులను సీసీఐకి వేయదలుచుకున్న ప్రతి రైతు ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయ సహాయకుల చేత రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బివిజి. సుధాకర్ మీడియాకు ప్రకటన ద్వారా తెలిపారు. రైతులు పత్తిని ఏరోజు అమ్ముకోవాలనుకుంటున్నారో కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ ముందుగానే చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీసీఐ కొనుగోలు ప్రారంభ దశలో మొదటి విడతలో 60శాతం రెండో విడతలో 40శాతం పత్తిని కొనుగోలు చేసే వారని, అయితే ప్రస్తుతం సీసీఐ పూర్తి పరిమాణంతో ఎకరాకు 10 గంటల చొప్పున ఒకేసారి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న సందర్భంలో ప్రతి రైతు తమ మొత్తం ఉత్పత్తిని పరిమాణాన్ని పూర్తిగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని సకాలంలో రిజిస్ట్రేషన్ మరియు స్లాట్ బుకింగ్ చేసుకుని సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పుస్తక పఠనంపై అవగాహన

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలో జరుగుతున్న 58వ గ్రంథలయ వారోస్టవాల సందర్భంగా గ్రంథాలయ అధికారిని సుజాత ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర సమరయోధులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్ల నుండి భారతదేశ ప్రజలను విముక్తి చేసేందుకు స్వాతంత్ర సమరయోధులు చేసిన ప్రాణ త్యాగం గురించి వివరించారు. అనంతరం ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ వల్ల కలిగే నష్టాలు, లాభాల గురించి వివరిస్తూ పుస్తక పఠనం వల్ల లభించే జ్ఞాన సంపద గురించి విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని సుజాత వివరించారు. హైస్కూల్ లైబ్రేరియన్ మహమ్మద్ రఫీ, విశ్రాంత హెడ్ మాస్టర్ రామకృష్ణ, విద్యార్థిని వీద్యార్థులు పాల్గొన్నారు. నేడు 2025 11-18. మంగళవారం వకృత్వ పోటీలు, చిత్రలేకణం, క్రీడలు, నేర్వార్తించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని విద్యార్థినీ విద్యార్థులు పోటీలలో పాల్గొని ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.

చారిత్రాత్మక వేదికగా విశాఖ సమ్మిట్ : ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో సిఐఐ భాగస్వామ్య సదస్సు నిరూపించిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి ఫరూక్, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్యతో కలసి మాట్లాడుతూ సిఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాకుండా, రాష్ట్రాన్ని గ్లోబల్ దృష్టిగా కేంద్రీకరించిందన్నారు. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారని, రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారని, ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో రాష్ట్రంలో పరిశ్రమలు క్యూ కట్టాయన్నారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకొని పెట్టుబడుల వర్షం కురిపించడం చంద్రబాబు, లోకేష్ లకు పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజన్ ను చూపిందని, మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్షమన్నారు. రూ.3,65,304 కోట్లు పెట్టుబడులతో 1,26,471 ఉద్యోగావకాశాలు సృష్టించే 35 సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం చూస్తుంటే ప్రభుత్వంపై పారిశ్రామిక వేత్తల్లో విశ్వాసం ఎలా ఉందో తేట తెల్లమైందన్నారు. ఏపీ సీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పరి సురేష్ కుమార్, దూదేకుల దస్తగిరి పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన కాశింతల క్షేత్రం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణశివార్లలో వకుళానది ఒడ్డున వెలసిన కాశింతల క్షేత్రం కార్తీక కడ సోమవారం భక్తులతో నిండిపోయింది. క్షేత్రంలోని దారులన్ని సోమవారం భారీగా తరలివచ్చిన భక్తులతో నిండి పోయాయి. భక్తులు కొంగుబంగారంగా భావించే స్వామిని దర్శించేందుకు తెల్లవారుఝామునుంచే భక్తులు తరలి రావడంతో క్షేత్ర పరిసరాల్లో భక్తుల సందడి కనిపించింది. భక్తులు ఆలయం ఎదురుగా ఉన్న వకుళానదిలో స్నానం చేసి కాశీవిశ్వేశ్వరుడు, అన్నపూర్ణాదేవిలను దర్శించి పూజలు జరిపారు. అనంతరం ఆలయానికి ఎదురుగా వనంలో వనభోజనాన్ని స్వీకరించారు. క్షేత్రంలో కాశీవిశ్వేశ్వరస్వామి, అన్నపూర్ణాదేవిలకు ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. భక్తులు నదిని దాటితే నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున భక్తులు వెళ్లకుండ అడ్డు వేయడంతో పాటు పోలీసులను కాపలాగా ఉంచారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండ అన్నప్రసాదాన్ని అందించేందుకు నిర్వాహకులు మహాలక్ష్మి సంస్థల అధినేత ఇంజేటిరంగేశ్వరరెడ్డి, మరికొందరు నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్షేత్రంలో ఏర్పాటుచేసిన కోలాటం ప్రత్యేకతను చాటుకుంది. ఈ కార్యక్రమం యువతను ఉర్రూత లూగించింది. అహోబిలం బైపాస్ రోడ్డు ప్రక్కగా వాహనాలు పార్కింగ్ చేసేలా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో ఎలాంటి సమస్య లేకుండ భక్తులు కాశీవిశ్వేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, సింగం వెంకటేశ్వరరెడ్డి, గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్‌కు గ్లోబల్ క్లాస్ రూం అవార్డు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : దుబాయ్‌లో స్కూల్ గ్రేడ్ వారు నిర్వహించిన ఫ్యూచర్ ఎడ్యుకేషన్ దుబాయ్ 2025 కార్యక్రమంలో శ్రీ శాంతినికేతన్,శ్రీ సంకల్ప్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ కు గ్లోబల్ క్లాస్ రూం అవార్డు 2025 సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ అత్యుత్తమ విద్యా విధానం అయిన ఫిన్లాండ్ ఎడ్యుకేషన్ ను శ్రీ శాంతినికేతన్, శ్రీ సంకల్ప్ విద్యా సంస్థలందు ప్రవేశపెట్టుటకు కోడ్ స్కూల్ చైర్మన్ కైసు పల్లాస్కాల్లియోతో సుధాకర్ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ప్రపంచస్థాయి విద్యా విధానం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత పెంచడానికి, మెరుగైన ఫలితాలను సాధించడానికి ఎంతగానో ఉపకరిస్తుందని సుధాకర్ తెలిపారు.

హిందూపురంలో వైసీపీ కార్యాలయం ధ్వంసం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : హిందూపురంలో వైకాపా కార్యాలయాన్ని టిడిపి గుండాలు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని నంద్యాల గాంధీ చౌక్ నందు మహాత్మాగాంధీ విగ్రహానికి వైకాపా జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సి ఇషాక్ బాషాలు వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురంలో వైయస్ఆర్సీపీ కార్యాలయంన్ని టిడిపి గుండాలు ధ్వంసం చేయడం హెమైన చర్య అని అలాగే సౌదీలో జరిగిన ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన వారు మృతి చెందడం చాలా దురదృష్టకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వైఎస్సార్సీపీ ఆద్వర్యంలో మౌనం పాటించారు. జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్ మిల్ అమీర్ వైసిపి నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

స్వాతంత్ర సమరయోధులు, కవులపై వాక్కృత్వ పోటీలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: జాతీయ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి. సోమవారం గ్రంథాలయ అధికారి ఆశాజ్యోతి సమక్షంలో విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధులు మరియు కవుల మీద వకృత్వ పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఆశాజ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యావంతుడు గ్రంథాలయాన్ని వినియోగించుకుని మంచి మంచి పాఠ్యపుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. చదువుకు హద్దులు లేవనే వయసుతో సంబంధం లేదని ప్రతి ఒక్క వ్యక్తి గమనించలన్నారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో గురురాజా విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం లలిత నగర్ నందలి గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అత్యంత వైభవంగా వీకెండ్ ఫెస్టిని నిర్వహించారు. గురు రాజా ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్ పి. షేక్షావల్లిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వీకెండ్ ఫెస్టిలో పాఠశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. గురురాజా పాఠశాల మైదానంలో నిర్వహించిన అభినందన సభకు డిప్యూటీ డిఇఓ శంకర్, శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి, డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ముఖ్య అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. నాణ్యమైన విద్యనందిస్తూ వారి విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 14,000 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా అందులో గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు సత్తా చాటి విజేతలుగా నిలిచారన్నారు. గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయి చేరుకున్నారని, అలాంటి బోధనలందిస్తున్న పాఠశాల డైరెక్టర్ పి. షేక్షావలిరెడ్డిని అభినందించారు.

కార్తీక మాసం కడ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : బనగానపల్లె మండలం యాగంటి క్షేత్రం సమీపంలోని యాగంటి బసవన్న గోశాల వద్ద బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, సతీమణి కాటసాని జయమ్మ కలిసి శ్రీ కృష్ణుడు విగ్రహానికి అభిషేకం నిర్వహించి నియోజకవర్గ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కాటసాని నాగార్జున రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ కాటసాని నాగార్జున రెడ్డి జ్ఞాపకార్థం గా ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, అవుకు మండలం వైసీపీ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, పాతపాడు గ్రామ వైసీపీ పార్టీ నాయకులు బెడదల చంద్రశేఖర్ రెడ్డి,గడ్డం వెంకటేశ్వర్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు

ఉచిత ఉపకరణాల శిబిరం

విశాలాంధ్ర-పాణ్యం : పాణ్యం మండలంలోని మండలం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాల కొరకు నిర్ధారణ శిబిరం నంద్యాల శాసనసభ నియోజకవర్గం పరిధిలోని నంద్యాల నందు గల ఎస్పిజి ఉన్నత పాఠశాలలో ఈనెల 29వ తేదీన నిర్వహించబడునని, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారులు కోటయ్య, సుబ్రహ్మణ్య, ఐఇఆర్టీలు పాంఫ్లెట్‌ను ఇనాగరేషన్ చేశారు. ఈ సందర్భముగా అధికారుల వారు మాట్లాడుతూ అసెస్మెంట్ క్యాంపుకు విచ్చేయు దివ్యాంగ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు వచ్చేటప్పుడు సదరం సర్టిఫికెట్,మండల మెడికల్ ఆఫీసర్ వారి సర్టిఫికెట్, బియ్యం కార్డు ఆదాయ కుల ధ్రువీకరణ సర్టిఫికేట్ ,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, మూడు ఫోటోలు యూనిక్ డిజేబులిటీ గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి వారికి అవసరమైన ఉపకరణాల నిర్ధారణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పాత్రికేయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - వెలుగోడు : పాత్రికేయులు సమాజానికి అద్దం లాంటి వారు అని యస్డిపిఐ నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బందులు ఉన్నా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టుల సేవలను ప్రశంసించారు. అనంతరం పాత్రికేయులను శ్యాలువాలతో సన్మానిచ్చి స్మృతి చిహ్నాలు అంతజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి గౌస్ మదిన్, ఉపాధ్యక్షులు హఫీష్ షఫీ, కార్యదర్శి తౌసీఫ్, కోశాధికారి మోయిన్, కమిటీ సభ్యులు ఇమ్రాన్, ఫయాజ్, సద్దాం హుస్సేన్, సయ్యద్ ఫజులుల్లా, పాత్రికేయులు రఘురాముడు యాదవ్, సుల్తాన్, చాంద్ బాషా, షఫుద్దీన్,నజీర్, ముస్తక్, నూర్ బాషా, జాఫర్, జమాల్,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మందులను తక్కువ మోతాదులు ఉపయోగించాలి

విశాలాంధ్ర - హొళగుంద:మండలంలోని రైతులందరూ పంట రక్షణ కోసం పురుగుమందులను తక్కువ మోతాదులు ఉపయోగించి వరి పంటను అధిక దిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ కోరారు. హొళగుందలో సోమవారం వ్యవసాయ అధికారి ఆనంద్ లోక దళ్, పొలంబడి ఎక్సటర్ ఇవాల్యులేటర్ రాధా ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వ్యవసాయ అధికారి ఆనంద్ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల వాడటం వల్ల పర్యావరణ పరిరక్షించుకోవడం కాక నాణ్యమైన దిగుబడులను పొందవచ్చని అన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడుకోవడమే కాకుండా ప్రకృతిని కూడా కాపాడినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఆర్ఎన్ఆర్ -7034 రకం వరికిట్ల వంట పొలాలను సందర్శించారు. పొలంబడి కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, ఏ ఏవోలు కృష్ణా నాయక్, రమేష్, ఎఫ్ పి ఓ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు గవి సిద్ధప్ప, జంబప్ప, సిద్ధార్థ గౌడ్ పాల్గొన్నారు.

రూ.1 కోటి రైతు రుణాలు మంజూరు

విశాలాంధ్ర - చిప్పగిరి: స్థానిక బెల్డోన సహకార పరపతి సంఘం నందు రూ.1 కోటి రూపాయలు రైతులకు రుణాలు మంజూరైనట్లు బెల్డోన సహకార పరపతి సంఘం సీఈవో హరికృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక సొసైటీ కార్యాలయం నందు పాత్రికేయులతో మాట్లాడుతూ ఒక్కో రైతుకు రూ.10 లక్షల వరకు, ఎకరాకు 2 లక్షల చొప్పున రుణాలు ఇస్తున్నామన్నారు.గతంలో రుణాలు తీసుకున్న రైతులు చెల్లించని వారిని రికవరీ విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం వల్ల సొసైటీకి రూ.1 కోటి రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతకుముందు రైతుల యొక్క భూములను ఆలూరు కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రవి ప్రకాష్,బ్యాంకు సూపర్వైజర్ రవి ప్రకాష్ రెడ్డిలు సోమవారం మండల పరిధిలోని నంచర్ల, కుందన గుర్తి, తిమ్మాపురం, దౌల్తాపురం, గుమ్మనూరు గ్రామాలలో పర్యటించి రైతుల భూములను పరిశీలించడం జరిగిందన్నారు.రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే మరి కొంత మంది రైతులకు రుణాలు ఇవ్వవచ్చు అన్నారు. అప్పుడే బ్యాంకులు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

ప్రజలకు సేవలు అందించడమే పోలీసుల ధ్యేయం

విశాలాంధ్ర - సి.బెళగల్ : ప్రజలకు సేవలు అందించడమే పోలీసుల ద్వేయమని ఎస్సై వేణుగోపాల్ రాజు అన్నారు. సోమవారం బెళగల్ లో పాత బస్టాండ్ దగ్గర పోలీసుల సేవలపై ప్రజలకు ఎస్ఐ వేణుగోపాల్ రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే మా దృష్టికి తీసుకోని రావాలన్నారు. అలాగే ఎక్కడైనా ప్రజలకు, సమాజానికి నష్ట కష్టాలు కలిగించే సంఘటనలు జరిగిన వాటిని ఎవరైనా ప్రజలు చూసినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు. ప్రదానంగా గ్రామాల్లో ప్రజల మధ్య చిన్నపాటి గొడవలు జరగడం ఆచిన్న పాటి గొడవలతో మనస్పర్థలు పెద్దగా చేసుకొని కుటుంబాలు విచ్చిన్నం చేసుకుంటున్నారని కావున గ్రామాల్లో ప్రజలు చిన్నపాటి సంఘటనలను మనసులో పెట్టుకోకుండా కొందరు కలిసి మెలిసి ప్రశాంత జీవితం గడిపేందుకు అలవాటు చేసుకోవాలని ఎస్సై ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వేణుగోపాలనతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పసుపులలో బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని పసుపుల గ్రామంలో గల గుండం మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో కార్తీక సోమవారం సందర్భంగా రాష్ట్రస్థాయి వృషభ రాజు బండలాగు పోటీలు నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 20 జతలు వృషభ రాజములు పోటీలో పాల్గొన్నాయి. ఆలయ పండితులు ఆలయ చైర్మన్ బిసి రాజారెడ్డికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భూషన్న , శివచంద్ర ప్రసాద్ స్వామి, చైర్మన్ సిద్దేశ్వరప్ప, విష్ణువర్ధన్ రెడ్డి , షేక్షావలి, బాల నాయుడు, ఓబులేసు, తిరుపతి నాయక్, జయ నాయక్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.